ఆర్థిక సంస్కరణలు- పేదరికం, నిరుద్యోగం

SAKSHI

1. వితంతువులు, వికలాంగుల్లో స్వయం ఉపాధి పెంపొందించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం?

జ: కామధేను యోజన

2. 1994-2008 కాలంలో సంఘటిత రంగంలో సగటు వార్షిక ఉపాధి వృద్ధి?

జ: 0.05 శాతం

3. 11వ ప్రణాళికలో ఉపాధి వ్యూహంలో భాగంగా ఏ రంగం అధిక ఉపాధి కల్పిస్తుందని ఆశించారు?

జ: గ్రామీణ, చిన్న తరహా సంస్థలు

4. గంగా కల్యాణ్ యోజనను ఏ పథకంలో విలీనం చేశారు?

జ: స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన

5 జవహర్ గ్రామ సమృద్ధి యోజనను ఏ పథకంలో విలీనం చేశారు?

జ: సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన

6. గ్రామీణ చేతి వృత్తుల వారికి ఆధునిక పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏ పథకంలో విలీనం చేశారు?

జ: స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన

7. జననీ సురక్ష యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

జ: ఏప్రిల్ 12, 2005

8. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం- 2008లో విలీనమైన కార్యక్రమాలు?

జ: ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం.

9. గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: జులై 1969

10. కంపెనీల చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు? **జ: 1956**

11. షెడ్యూల్డ్ కులాలు, తెగల కుటుంబాలతోపాటు గ్రామీణ కుటుంబాల్లో పేదరిక రేఖ దిగువనున్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి 1988-89లో ప్రారంభించిన పథకం?

జ: కుటీర్ జ్యోతి ప్రోగ్రామ్

12. శిక్ష సహ యోగ్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

జ: డిసెంబర్ 31, 2001

13. అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రతా చట్టాన్ని ఎప్పుడు రూపొందిం చారు?

జ: మే 2009

14. పేద ప్రజలకు ఆహారభద్రత కల్పించడానికి ఉద్దేశించిన పథకం

జ: **అంత్యోదయ అన్నయోజన**

15. కనీస వేతన చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

జ: **1948**

16. పట్టణ ప్రాంతాల్లో మురికి వాడల అభివృ ద్ధికి ఉద్దేశించిన పథకం?

జ: **జాతీయ మురికి వాడల అభివృద్ధి కార్యక్రమం (1996)**

17. బాలిక స్థితిగతులను మెరుగు పరచడానికి ఉద్దేశించిన పథకం

జ: **భాగ్యశ్రీ బాలకల్యాణ్ పాలసీ**

18. అతి పేద జిల్లాల్లో ఉపాధి కల్పనకు ఉద్దేశించిన పథకం?

జ: **జయప్రకాశ్ నారాయణ్ రోజ్‌గార్ గ్యారంటీ యోజన**

19. సమగ్ర ఆవస్ యోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు? జ: **1999-2000**

20. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్?

జ: **1961**

21. ఖేతి హార్ మజ్దూర్ బీమా యోజన ముఖ్య ఉద్దేశం?

జ: **భూమిలేని వ్యవసాయ కార్మికులకు బీమా**

22. గ్రామీణ ప్రాంతాల్లో గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: **1995-96**

23. 'చక్రీయ రీతిలో నిలకడగా ఉండే కొన్ని శక్తుల చర్యలు, ప్రతిచర్యలకు పాల్పడి పేద దేశంలో ఉండే పేదవారిని పేద వారిగానే ఉండేలా చేస్తున్నాయి' అని వర్ణించినవారు?

జ: **రగ్నార్ నర్క్స్**

24. కనీస జీవనాధార వ్యయం చేయలేని స్థితిని ఏమంటారు?

జ: **నిరపేక్ష పేదరికం**

25. సాపేక్ష పేదరికాన్ని దేని ద్వారా గణించొచ్చు?

జ: **లారెంజ్ వక్రరేఖ**

26. ఆదాయం లేదా వినియోగ వ్యయంలో వ్య త్యాసం ఆధారంగా నిర్ణయించే పేదరికం?

జ: **సాపేక్ష పేదరికం**

27. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని పేదరికం?

జ: **సాపేక్ష పేదరికం**

28. నిరపేక్ష పేదరికాన్ని ఏ విధంగా లెక్కించొచ్చు?

జ: **తలల లెక్కింపు నిష్పత్తి**

29. బాండెడ్ లేబర్ (రద్దు) సిస్టమ్ యాక్ట్?

SAKSHI

జ: 1976

30. భారత్ నిర్మాణ్ కార్యక్రమం అమలుకు మొదటి నాలుగేళ్ల కాలంలో అంచనా వ్యయం?

జ: ₹ 1,74,000 కోట్లు

31. జాతీయ పనికి ఆహార పథకాన్ని 2004 నవంబర్‌లో ఎన్ని వెనకబడిన జిల్లాల్లో ప్రవేశపెట్టారు?

జ: 150

32. ఎడారి ప్రాంత అభివృద్ధి కార్యక్రమ వ్యయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా? **జ: 75 : 25**

33. స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

జ: డిసెంబర్ 1, 1997

34. 2009-10లో ఆహార సబ్సిడీ వ్యయం

జ: రు.55,600 కోట్లు

35. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

జ: డిసెంబర్ 2001

36. గుజరాత్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన Kunwar Bainu namerun పథక ఉద్దేశం?

జ: ₹ 7500 కంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాల్లోని స్త్రీల వివాహాలకు ₹5,000ల ఆర్థిక సహాయం అందించడం.

37. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

జ: సెప్టెంబర్ 25, 2001

38. ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పెన్షన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 19 నవంబర్,2007

39. ప్రతిభా కిరణ్ యోజనను ఏ రాష్ట్రం ప్రవేశపెట్టింది? **జ: మధ్యప్రదేశ్**

40. రాజీవ్‌గాంధీ శ్రామిక్ కల్యాణ్ యోజనను ఎప్పుడు ప్రవేశపెట్టారు?

జ: ఏప్రిల్ 1, 2005

41. 'పేదరిక సరిహద్దులో ఉండే కొంతమంది పేదవారిని పేదరిక రేఖ ఎగువకు తీసుకురావడంకంటే అట్టడుగు ఉండే నిరుపేదలను అభివృద్ధి చేయడం సాంఘికంగా లాభదాయకం' అని భావించిన వారు?

జ: సేన్

42. వ్యవసాయ శ్రామికుల ధరల సూచీ ఆధారంగా పేదరికాన్ని లెక్కించినవారు?

జ: బర్దన్

43. పావర్టీ ఇన్ ఇండియా గ్రంథకర్త?

జ: దండేకర్, రథ్

44. భారత్‌లో పేదరిక అంచనాలను రూపొందించే అధికారిక సంస్థ?

SAKSHI

జ: **నేషనల్ శాంపుల్ సర్వే**

45. భారత్‌లో పేదరిక అంచనాలను మొదట రూపొందించిన వారు?

జ: **దాదాభాయి నౌరోజీ**

46. పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా గ్రంథకర్త?

జ: **దాదాభాయి నౌరోజీ**

47. ఆదాయ పంపిణీ ప్రజల జీవనస్థాయి పరిశీలనకు ఏర్పాటైన కమిటీ అధ్యక్షుడు?

జ: **మహలోనబిస్**

48. ‘నిరుద్యోగం యువకులు తీవ్రవాదులుగా మారడానికి దారితీసింది’ అని ఎవరు పేర్కొన్నారు?

జ: **వి.వి. గిరి**

49. వ్యవసాయపర నిరుద్యోగిత ఏ దేశాల్లో ఎక్కువ?

జ: **అభివృద్ధి చెందుతున్న దేశాల్లో**

50. అభివృద్ధి చెందిన దేశాల్లో నిరుద్యోగిత ఏర్పడడానికి కారణం?

జ: **సార్థక డిమాండ్ లోపించడం**

51. అల్ప ఉద్యోగిత అంటే?

జ: **ఒక వ్యక్తి తన ఉత్పాదక శక్తి కంటే తక్కువస్థాయి ఉత్పాదక పనుల్లో పనిచేయడం**

52. సర్వే జరిపే సంవత్సరానికి మొత్తం కాలంలో నిరుద్యోగులుగా ఉన్నవారిని ఎలా పరిగణించొచ్చు.

జ: **సాధారణ స్థితి నిరుద్యోగం**

53. సర్వే జరిపే వారానికి ముందు వారంలో ఒక గంట కూడా పనిదొరకని స్థితిని ఏమంటారు?

జ: **వారంవారీస్థితి నిరుద్యోగిత**

54. ప్రచ్ఛన్న నిరుద్యోగిత గురించి ఎవరు వివరించారు?

జ: **ఆర్థర్ లూయిస్**

55. గ్రామీణ పేదరికాన్ని అంచనా వేయడంలో విశేష కృషి చేసిన వారు?

జ: **మిన్హాస్**

56. 2004–05లో NSSO అంచనా ప్రకారం మిక్స్‌డ్ రీకాల్ పీరియడ్ ఆధారంగా దేశంలో పేదరిక శాతం?

జ: **21.8**

57. 1973–74లో భారత్‌లో పేదరిక శాతం?

జ: **55 శాతం**

58. పేదరిక అంచనాలకు ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన కమిటీ?

జ: **లక్డావాలా**

59. గృహ నిర్మాణ రంగాన్ని మినహాయించి మిగిలిన అన్ని రంగాల్లోనే ఆదాయ–ఉపాధి వ్యాకోచత్వం

SAKSHI

ఒకటి కన్నా తక్కువగా ఉన్నట్లు అంచనా వేసినవారు?

జ: ఛాదా, సాహు

60. 'ఆర్థికవృద్ధి నుంచి ఉపాధి కల్పనను పొందడం కంటే ఉపాధి కల్పన నుంచి ఆర్థిక విధానం పొందే విధానం భారతదేశం వంటి శ్రమ పుష్కల దేశాలు అనుసరించాలి' అని ఎవరు పేర్కొన్నారు?

జ: మహబూబ్ హుల్ హక్

61. అంత్యోదయ కార్యక్రమం రాజస్థాన్ తర్వాత ఏ రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది?

జ: ఆంధ్రప్రదేశ్

62. మిలియన్ బావుల పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ: 1988

63. NSSO అభిప్రాయంలో 2007-08లో రోజువారీ స్థితి నిరుద్యోగిత ఆధారంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం?

జ: 8.4 శాతం

64. పేదరిక నిర్మూలన లక్ష్యంగా తీసుకున్న ప్రణాళిక?

జ: 5వ ప్రణాళిక

65. పేదరిక అంచనాలకోసం ఏర్పాటైన టెండూల్కర్ కమిటీ వినియోగ వ్యయ జాబితాలో ఏ అంశాలను చేర్చింది?

జ: ఇంటి అద్దె, విద్య, వైద్యానికయ్యే వ్యయం

66. అల్పాభివృద్ధి దేశాల్లో నిరుద్యోగం ఏర్పడడానికి కారణం?

జ: ఉత్పాదక సామర్థ్యాలు లోపించడం

SAKSHI